


ఉపాధ్యాయుల పదోన్నతుల జాబితా వెల్లడి

కర్నూలు(ఎడ్యుకేషన్), జూన్ 14: జిల్లాలోని మున్సిపల్ యాజమాన్య పాఠశాలలో పని చేస్తున్న ఎస్‌జీటీ, భాషా పండితులకు పాఠశాలల సహాయకుల పదోన్నతులకు సంబంధించిన సీనియర్ జాబితా అధికారులు శుక్రవారం విడుదల చేశారు. అర్హతల ఆధారంగా సబ్జెక్టుతో సహా డీఈవో వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు డీఈఓ శామ్యూల్ తెలిపారు. ఈ సీనియారిటీ జాబితాను ఉపాధ్యాయులు సరి చూసుకోవాలని ఆయన సూచించారు.

టైటిల్ రద్దు.. రైతుల్లో ఆనందం..!

ఒక చట్టం.. ప్రజలకు మేలు చేయాలి. సర్వజనుల సంక్షేమం, అభివృద్ధి.. ఆలోచించి నిబంధనలు రూపొందించాలి. మరీ ముఖ్యంగా భూములకు సంబంధించిన చట్టాలను అత్యంత జాగ్రత్తగా, పకడ్బందీగా చేయాలి. అయితే.. జగన్ సారథ్యంలోని గత వైసీపీ ప్రభుత్వం ల్యాండ్ టైటిల్ యాక్ట్ (భూ యాజమాన్య హక్కు చట్టం) పేరుతో రైతుల భూములకే ఉరి వేసింది. కేంద్ర ప్రభుత్వం వద్దన్న అంశాలను చేర్చి.. భూ హక్కులకే ఎసరు తెచ్చేలా అడ్డగోలుగా చట్టాన్ని తయారు చేశారు. ట్రిబ్యునల్స్ పేరిట రెవెన్యూకు అధికారం ఇచ్చి రైతులు కోర్టుకు వెళ్లే అవకాశం లేకుండా చేశారు. ఈ చట్టంపై అన్నదాత గుండెల్లో ఆందోళన మొదలైంది. మా భూములకు రక్షణ ఏదీ..? అంటూ భయాందోళన చెందారు. రైతుల పాలిట ఉరిగా మారిన ఈ చట్టాన్ని టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అధికారంలోకి రాగానే రద్దు చేస్తామని ప్రతిపక్ష నేతగా టీడీపీ అధినేత చంద్రబాబు స్పష్టమైన హామీ ఇచ్చారు. బహిరంగ సభల్లో టైటిల్ యాక్ట్ ప్రతులను తగలబెట్టారు. బాబు మాటిస్తే చేస్తాడు..! అని రైతులు విశ్వసించారు. చారిత్రక విజయం అందించారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు గురువారం బాధ్యతలు చేపట్టగానే కష్టజీవులకు సంకటంగా మారిన 'భూ యాజమాన్య హక్కు చట్టం' రెండో సంతకంతో రద్దు చేశారు. మట్టిమనుషులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.





- భూమిపై హక్కులకు నష్టం కలిగించేలా చట్టం
- అధికారంలోకి వస్తే రద్దు చేస్తామని చంద్రబాబు హామీ
- సీఎంగా రెండో సంతకంతో 'ల్యాండ్ టైటిల్ యాక్ట్' రద్దు
- మాట నిలుపుకున్న చంద్రబాబు..
- రైతుల్లో హర్షాతిరేకాలు




కర్నూలు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కర్నూలు, కోడుమూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, ఆలూరు, పత్తికొండ, పాణ్యం నియోజకవర్గాల పరిధిలో ఖరీఫ్ రబీలో సాగయ్యే 7.50 లక్షల హెక్టార్ల భూములు ఉన్నాయి. సుమారుగా 7.25 లక్షల మంది రైతులు భూములపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. భూమితో విడదీయలేని అనుబంధం రైతులదీ! గట్టు దగ్గర అంగుళం భూమి కోల్పోవడానికి ఇష్టపడరు. తమ భూమి విషయంలో ఎవరైనా వివాదం రాజేస్తే ఎంతదాకైనా పోరాటం చేసి భూమిని కాపాడుకుంటారు. భూమిపై రైతులకున్న సెంటిమెంట్ ఇది. అంతేకాదు.. రెవెన్యూ అధికారులు భూ వివాదాలు పరిష్కరించడంతో నిర్లక్ష్యం చేస్తే.. తమ చావుతోనైనా పొలాన్ని రక్షించుకోవాలని రెవెన్యూ కార్యాలయాల వద్ద ఆందోళన చేసిన రైతులు ఎందరో ఉన్నారు. మట్టితో వారికున్న విడదీయలేని బంధం. అలాంటి భూములకే ఉరి వేసేలా గత జగన్ ప్రభుత్వం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తీసుకొచ్చింది. ట్రిబ్యూనల్స్ పేరిట రెవెన్యూ అధికారులకు పవర్ ఇచ్చి కోర్టుకు వెళ్లలేని దారుణ పరిస్థితిని జగన్ ప్రభుత్వం తీసుకొచ్చింది. చట్టంలో నిబంధనలు చూసిన అన్నదాతలు ఆందోళనకు గురయ్యారు. రికార్డులు అన్నీ ఉన్నా.. ఈ భూమి తమదే అని రైతులే నిరూపించుకోవాల్సి రావడంతో భయం పట్టుకుంది. రైతుల సంఘాలు, న్యాయవాదులు, రాజకీయ పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. అయినా వైసీపీ ప్రభుత్వంలో చలనం కలగలేదు.

భయపడ్డ రైతులు

వైసీపీ ప్రభుత్వం అమలులోకి తెచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ అమలుపై రైతుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. రీసర్వే జరిగిన గ్రామాల్లో చాలా మంది రైతులకు 1బీ, అడంగల్ పత్రాలు ఆన్‌లైన్‌లో రావడం లేదు. దీనివల్ల ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో బ్యాంకుల ద్వారా రుణం తీసుకునేందుకు అవకాశం లేకుండా పోయింది. చాలా మంది రైతులకు భూముల విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు ఖరారు చేస్తూ భూహక్కు పత్రాలు జారీ చేశారు. ఎప్పుడో బ్రిటీష్ కాలంలో వంద సంవత్సరాల క్రితం నుంచి ఉన్న భూముల విస్తీర్ణాన్ని ప్రస్తుతం ఈ యాక్ట్ కారణంగా భూముల్లో కొంత భాగం కోల్పోవాల్సి రావడంతో రైతులు ఆందోళన చెందారు. మరోవైపు పాసు పుస్తకాలపై గత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఫొటోలు ముద్రించడంతో రైతుల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. తాము తరతరాల నుంచి పూర్వీకుల ద్వారా సంక్రమించిన పాసు పుస్తకాలపై జగన్ ఫొటో ఉండడాన్ని రైతులు జీర్ణించుకోలేకపోయారు. ప్రస్తుతం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జగన్ ఓడిపోవడానికి ప్రధాన కారణం ల్యాండ్ టైటిల్ యాక్ట్ ప్రధాన కారణమైంది. ఈ యాక్టులో భాగంగా 2020 డిసెంబరులో భూముల సర్వే ప్రక్రియకు రెవెన్యూ యంత్రాంగం రీసర్వే ప్రక్రియ చేపట్టారు. 2023 డిసెంబరు నాటికి 914 రెవెన్యూ గ్రామాల్లో సర్వేను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ఇప్పటి దాకా మూడు విడతల్లో 481 గ్రామాల్లో పూర్తి చేశారు. కర్నూలు జిల్లాలో 247 గ్రామాలలో సర్వే పూర్తయిందని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. మొదటి విడతలో 35వేలు, రెండో విడతలో 16,050, మూడో విడతలో 18,029 మొత్తం 69,079 మంది రైతులకు భూహక్కు పత్రాలు అందజేశారు.

ల్యాండ్ టైటిలింగ్‌తో ఉరితాడే



వైసీపీ ప్రభుత్వం తెస్తామన్న ల్యాండ్ టైటిల్ యాక్ట్ రైతులకు ఉరితాడు లాంటిది. పాతకాలం నుంచి వారసత్వంగా వచ్చిన భూమిని ఏదైనా అవసరాలకు తాకట్టు పెట్టాలన్నా, విక్రయించుకోవాలనుకున్నా అధికారుల అనుమతి ఉండాలంట. ఇదెక్కడి న్యాయం. రైతుల మధ్య భూ తగాదాలు ఏర్పడినా కోర్టుకు వెళ్లే అవకాశం లేదంట. దీంతో చాలా భయపడ్డాం. మళ్లీ వైసీపీకి అధికారం వచ్చి ఉంటే జగన్ చట్టాన్ని అమలు చేసుండేవారు. దుర్మార్గ ఆలోచన చేసిన వైసీపీకి తగిన శాస్తి జరిగింది.

- బంకు గిడ్డయ్య, అనుగొండ, కోడుమూరు

రైతుల కళ్లలో సంతోషం నింపారు



ఎన్నికల ప్రచారంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తామని చంద్రబాబు, పవన్ రైతులకు భరోసా ఇచ్చారు. ఇందులో భాగంగానే బాధ్యతలు చేపట్టిన వెంటనే సీఎం చంద్రబాబునాయుడు దుర్మార్గ ల్యాండ్ టైటిల్ చట్టాన్ని ఒక్క సంతకంతో రద్దు చేశారు. రైతన్నల కళ్లలో సంతోషాలు నింపారు. రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు.

- రాఘవేంద్రయాదవ్, ప్యాలకుర్తి, కోడుమూరు

మా భూమిపై మాకు నమ్మకం వచ్చింది



వైసీపీ ప్రభుత్వంలో జగన్ రెడ్డి ల్యాండ్ టైటిల్ యాక్టు తెచ్చి మా భూములు మాకు ఉంటాయో ఉండవో అని బాధపడ్డాం. జగన్ తెచ్చిన ఈ చట్టం ద్వారా మా భూములపైన ఆయన పెత్తనం ఏమిటని అనుకున్నాం. మా అనుమతి లేకుండానే భూపత్రాలను వారి ఆధీనంలో పెట్టుకున్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు అధికారంలోకి రావడంతో ల్యాండ్ టైటిల్ యాక్టును రద్దు చేసి మా భూమిపై మాకు చంద్రబాబు హక్కు కల్పించడం సంతోషంగా ఉంది.

-బోయ గడిగి అయ్యన్న, రైతు కోసిగి

రైతులకు చంద్రబాబు ప్రాణం పోశాడు



గత వైసీపీ ప్రభుత్వంలో సీఎం హోదాలో జగన్ రెడ్డి ల్యాండ్ టైటిల్ యాక్టును తీసుకురావడంతో రైతులకు వారి భూమిపై వారికే హక్కు లేకుండా చేశాడు. అయితే రైతుల భూమిని కూడా తన భూమి లాగా ఈ యాక్టు ద్వారా జగన్ మార్చుకున్నాడు. చంద్రబాబు అధికారంలోకి రావాలని రైతులందరం కలిసి చంద్రబాబును అధికారంలోకి తీసుకొచ్చాం. ఆయన వచ్చిన వెంటనే ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఆ చట్టాన్ని రద్దు చేయడం మాకు చాలా ఆనందంగా ఉంది.

- గోసులదొడ్డి తిక్కయ్య, రైతు వందగల్లు, కోసిగి మండలం

మాట నిలుపుకున్న చంద్రబాబు

రాష్ట్రంలో టీడీపీ సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం వస్తుంది.. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టగానే రైతుల పాలిట ఉరిగా మారిన భూ యాజమాన్య చట్టం (టైటిల్ యాక్ట్) రద్దు చేస్తామని ప్రతిపక్ష నాయకుడిగా టీడీపీ అధినేత చంద్రబాబు స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ చట్టంపైనే రెండో సంతకం చేస్తానని రైతులకు భరోసా కల్పించారు. రైతులు భయపడాల్సిన అవసరం లేదు. మన ప్రభుత్వం రావడం తథ్యం. చట్టం రద్దు చేయడం ఖాయం..' అంటూ అన్నదాతల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచారు. పాణ్యం నియోజకవర్గ కల్లూరు చెన్నమ్మ సర్కిల్, మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం, కోడుమూరు నియోజకవర్గం గూడూరు, ఎమ్మిగనూరు పట్టణం తేరు బజారులో జరిగిన ప్రజాగళం బహిరంగ సభల్లో వివాదాస్పదమైన టైటిల్ యాక్ట్ జిరాక్స్ కాపీలు తగలబెట్టారు. చంద్రబాబు మాటిస్తే చేస్తాడు..! అని రైతుల విశ్వసించారు. తమ భూములకే ఎసరు పెట్టిన జగన్‌కు వ్యతిరేకంగా ఓటు వేశారు. టీడీపీ కూటమికి చారిత్రాత్మక విజయాన్ని అందించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలు సహా 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో గెలిపించారు. 12న చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. గురువారం సాయంత్రం 4.15 గంటలకు సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఆ వెంటనే రెండో సంతకంతో 'భూ యాజమాన్య హక్కు చట్టం' రద్దు చేశారు. దీంతో రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. బాబు ఇచ్చిన మాట నిలుపుకున్నారని సంబరాలు చేసుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగానే కాదు.. జిల్లాలో 7.25 లక్షల మందికిపైగా రైతుల్లో సంతోషాలు వెల్లువిరిశాయి.



సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంభకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతల/హామీదారులు పేర్లు: నం.1) M/s. జ్యోతి కాటన్స్, డోర్ నం. 17/837/309/ఎ, క్రాంతి నగర్, ఆదోని, కర్నూల్ జిల్లా-518301. నం.2) శ్రీ బి. మల్లికార్జున, తండ్రి స్వర్గీయ బి. తిప్పన్న, నం.17/837-68-1, క్రాంతి నగర్, ఆదోని, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518301. నం.3) శ్రీమతి బి. జ్యోతి భర్త బి. మల్లికార్జున, నం.17/837-68-1, క్రాంతి నగర్, ఆదోని, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518301. నుండి 12.06.2024 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, ఏమేని ఇతర బకాయితో కలిపి 11.06.2024 నాటికి రూ. 1,04,45,337/- (రూపాయలు ఒక కోటి నాలుగు లక్షల నలభై ఐదు వేల మూడు వందల ముప్పై ఏడు మాత్రమే) లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి/ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు- సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంకుకు తనఖా పెట్టబడిన స్థిరాస్తులు

షెడ్యూలు- ఎ: (శ్రీ బి. మల్లికార్జున, తండ్రి స్వర్గీయ బి. తిప్పనకు చెందిన ఆస్తి)

ఆదోని సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు కర్నూల్ రిజిస్ట్రేషన్ జిల్లాలోని ఆదోని టౌన్ & మున్సిపాలిటీ, ధనాపురం గ్రామంలోని గల హెక్టార్లు 0.749, ఎ.1.85 విస్తీర్ణం గల సర్వే నం.240/బిసి/2, సబ్‌డివిజన్ తరువాత సర్వే నం.240/బిసి లోని భూమి, సరిహద్దులు: తూర్పు : నరసన్న భూమి, పశ్చిమం: తిప్పస్వామి భూమి, ఉత్తరం: వెంకటేశ్ భూమి, దక్షిణం : వీరారెడ్డి భూమి.

రిజర్వ్ ధర రూ.36,00,000/-
(రూపాయలు ముప్పై ఆరు లక్షలు మాత్రమే)

షెడ్యూలు - బి : (శ్రీ బి. మల్లికార్జున, తండ్రి స్వర్గీయ బి. తిప్పనకు చెందిన ఆస్తి)

ఆదోని సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు కర్నూల్ రిజిస్ట్రేషన్ జిల్లాలోని ఆదోని టౌన్ & మున్సిపాలిటీ, క్రాంతినగర్‌లోని ప్లాట్ నం.251, సర్వే నం.357/1, కల్లుబావి గ్రామం వద్ద గల పాత డి.నం.17/837/164, ప్రస్తుత న్యూ నం.17/837/68/1 గల ఇల్లు, సరిహద్దులు : తూర్పు : బి. నారాయణ ఇల్లు, పశ్చిమం : రోడ్, ఉత్తరం : బాలకృష్ణ ఇల్లు, దక్షిణం: యం.రమేష్ ఇల్లు, ప్లాట్ కొలతలు : తూర్పు - పశ్చిమం : 50 అ. లేదా 15.24 మీ., ఉత్తరం-దక్షిణం: 22 అ. లేదా 6.70 మీ., మొత్తం ఏరియా : 122.22 చ.గ.లు, ఇంటి కొలతలు : తూర్పు-పశ్చిమం : 46 అ.లు, లేదా 14.02 మీ.లు, ఉత్తరం-దక్షిణం : 22 అ. లేదా 6.70 మీ., మొత్తం నిర్మాణం ఏరియా : 1,012 చ.అ.

రిజర్వ్ ధర రూ.33,00,000/-
(రూపాయలు ముప్పై మూడు లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీ:	ప్రదేశం
05-07-2024	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ఆదోని శాఖ, 79/1ఎ, ఇఎస్ఐ హాస్పిటల్ రోడ్, ఎన్టీఆర్ విగ్రహం వెనుక, ఆదోని-518301. టెలిఫోన్ నం: 08512-222611, సెల్ నం.9393098158.

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు : 1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతను/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ఆదోని శాఖ, 79/1ఎ, ఇఎస్ఐ హాస్పిటల్ రోడ్, ఎన్టీఆర్ విగ్రహం వెనుక, ఆదోని-518301. వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెల్పిన టెండరు-సహిత- వేలం అమ్మకం తేదీన మ. 12.00 గం.లకు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీలు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం: 08512-222611, సెల్ నం.9393098158లను సంప్రదించవచ్చును 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఏది ఎక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ. 01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి ఖర్చుల కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏమేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంభకోణం, తేది: 13.06.2024 — అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంభకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287
టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

మంత్రి టీజీ భరత్‌కు ఘన స్వాగతం

- మంత్రి హోదాలో తొలిసారిగా కర్నూలుకు రాక
- స్వాగతం పలికన వేలాదిమంది ప్రజలు, టీడీపీ శ్రేణులు
- జన్మనిచ్చిన జిల్లా రుణం తీర్చుకుంటా : టీజీ బరత్





కర్నూలు నగరంలో మంత్రి టీజీ భరత్ స్వాగత ర్యాలీలో జనవాహిని, అభివాదం చేస్తున్న టీజీ భరత్, ఎంపీ నాగరాజు, టీడీపీ నేతలు

కర్నూలు(అర్బన్), జూన్ 14: రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టి తొలిసారిగా అమాత్య హోదాలో శుక్రవారం కర్నూలుకు వచ్చిన టీజీ భరత్‌కు టీడీపీ శ్రేణులు, నగర ప్రజలు ఘనస్వాగతం పలికారు. హైదరాబాద్ నుంచి కర్నూలు చేరుకున్న ఆయనకు నగర శివారులో గజమాలతో స్వాగతం పలికారు. సెయింట్ జోసెఫ్ కాలేజీ నుంచి చిరంజీవిపార్కు, ఎన్‌ఆర్‌పేట, ఎస్‌బీఐ సర్కిల్, చిల్డ్రన్స్ పార్కు, గాంధీ నగర్, రాజవిహార్, బుధవారపేట, కలెక్టరేట్ మీదుగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి భారీ ర్యాలీగా మంత్రి టీజీ భరత్ చేరుకున్నారు. దారి పొడవునా బాణసంచా పేలుస్తూ, గజ మాలలతో సత్కరిస్తూ టీజీ భరత్‌కు ఆహ్వానం పలికారు.

నమ్మకంతో పరిశ్రమల శాఖ ఇచ్చారు : టీజీ భరత్

తనపై నమ్మకంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశ్రమలు, వాణిజ్య శాఖను కేటాయించారని మంత్రి టీజీ భరత్ అన్నారు. ర్యాలీ అనంతరం జిల్లా టీడీపీ కార్యాలయంలో అధ్యక్షుడు తిక్కారెడ్డి, ఎమ్మెల్యే బీటీ నాయుడు, ఎమ్మెల్యేలు కేఈ శ్యాంబాబు, బొగ్గుల దస్తగిరి, ఎంపీ బస్తిపాటి నాగరాజులతో కలిసి ఆయన మాట్లాడారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత దేవాలయం లాంటి జిల్లా పార్టీ కార్యాలయం చేరుకుని పాలన అక్కడి నుంచే ప్రారంభించాలని ఇక్కడికి వచ్చానన్నారు. జన్మనిచ్చిన జిల్లా రుణం తీర్చుకుంటానని తెలిపారు. కర్నూలుతో పాటు రాష్ట్రానికి సేవలు చేసే అదృష్టం తెలుగుదేశంపార్టీ కల్పించిందన్నారు. ప్రమాణ స్వీకార వేదికపై ప్రధాని మోదీకి చంద్రబాబు నాయుడు తనను పరిచయం చేయడం ఎంతో అదృష్టంగా భావించానన్నారు. దేశంలో పరిశ్రమలు పెట్టాలంటే పారిశ్రామిక వేత్తలు పరుగులు తీస్తున్నారని, ఆ పరిస్థితులు రాష్ట్రానికి తీసుకురావడమే తన లక్ష్యమన్నారు. ఇక ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ కోస్టల్ ఏరియాలో ఉన్నాయని, ఆక్వారైతల కష్టాలు తనకు తెలుసునని, దగ్గరుండి చూశానన్నారు. వారికి చేయూత ఇస్తూ ఆదుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానన్నారు. కర్నూలు నుంచి విజయవాడకు విమాన సర్వీసులు, కల్పించడంతో పాటు నైట్ పార్కింగ్ వ్యవస్థను కల్పించేందుకు ఎంపీ రామ్మోహన్‌నాయుడుతో ఇప్పటికే చర్చించానన్నారు. కర్నూలు నగరానికి చుట్టు హంద్రీ, తుంగభద్ర నదులున్నప్పటికి తాగునీటికి ప్రజలు ఎప్పుడు ఇబ్బందులు పడుతూనే ఉన్నారని, ఈ సమస్య పరిష్కారానికి గతంలోనే తన తండ్రి టీజీ వెంకటేష్ చెక్ డ్యామ్ ప్రతిపాదన పెడితే దాన్ని గత ప్రభుత్వం తొక్కిపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నంద్యాల నాగేంద్ర, వి. హనుమంతరావు చౌదరి, డి.జేమ్స్, బాబు రాజు, జనసేన నాయకులు అర్షద్ తదితరులు పాల్గొన్నారు.



WANTED TEACHERS

CLASS	SUBJECTS	MINIMUM QUALIFICATION
PRIMARY	ENGLISH	ANY DEGREE WITH TTC OR B.Ed
	SCIENCE	
	SOCIAL	
HIGH SCHOOL IIT	SOCIAL	B.Ed
	PHYSICS	
	CHEMISTRY	
PRINCIPAL		B.Ed
VICE- PRINCIPAL		B.Ed
LADY P.E.T		B.P.Ed
CLASSICAL DANCE TEACHER		
DRAWING		

@Acharya NEET Academy, Above Pulla Reddy Sweet House, 2nd Floor, Nalanda Complex, Raj Vihar Circle, Kurnool.
From 16-06-2024 (Sanday)

@ Saraswathi International School (CBSC), Yerravalli.
Fluency in English is must. Interested Candidates may Walk-in-Interview for DEMO with original certificates from 17-06-2024 (Moday) To 18-06-2024
FOR MORE DETAILS CONTACT : 9666806789, 98855 25231
Transport Facility is available from Kurnool
SHRE RAGHAVENDRA HIGH SCHOOL, SHANTHINAGAR, 26 KM FROM KURNOOL.
SHREE SARASWATHI INTERNATIONAL SCHOOL, (CBSE), YERRAVALLI, 38 KM FROM KURNOOL.

శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల దేవస్థానము, శ్రీశైలం : నంద్యాల జిల్లా - 518101.

ప్రకటన ప్రతి

ఆర్.సి.నెం. హెచ్5/2339/2022, తేది:07.06.2024

శ్రీశైల దేవస్థానముచే నిర్వహించబడుచున్న, వీరశైవాగమ పాఠశాల యందు 2024-2025 విద్యా సంవత్సరమునకు వీరశైవాగమ అర్చక ప్రవేశ కోర్సులో చేరుటకు తెలుగు భాషలో స్పష్టంగా వ్రాయగలిగి, చదవగలిగి, స్పష్టమైన ఉచ్చారణ, సంస్కృతం పరిజ్ఞానము కలిగి వీరశైవాగమము నందు ఆసక్తిగల **వీరశైవ జంగం (జంగమ)** విద్యార్థులచే ధరఖాస్తులు కోరబడుచున్నవి. దేవస్థానము వీరశైవాగమ పాఠశాల యందు కోర్సు కాలము ఆరు సంవత్సరములు, విద్యార్థులకు వసతి మరియు భోజన సౌకర్యములు దేవస్థానముచే సమకూర్చబడును.

నియమ, నిబంధనలతో కూడిన ధరఖాస్తు ఫారములను శ్రీశైల దేవస్థానము, వీరశైవాగమ పాఠశాల యందు తేదీ : 19.06.2024 నుండి తేదీ : 25.06.2024 వరకు ఉ.గం.10.00 ల నుండి సా. గం.5.00ల వరకు ఉచితముగా పొందవచ్చును. పూర్తి చేసిన దరఖాస్తులు తేదీ : 31.06.2024 లోపల చేరునట్లు **"శ్రీయుత కార్యనిర్వహణాధికారి, శ్రీశైల దేవస్థానము, శ్రీశైలం-518101, నంద్యాల జిల్లా.** చిరునామాకు పంపవలెను, లేదా నేరుగా కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయములో అందజేయవచ్చును.

విద్యార్థి వయస్సు తేదీ:01.07.2024 నాటికి 12 సంవత్సరములు పైబడి 14 సంవత్సరముల వయస్సు మించరాదు. అనగా తేదీ : 01.07.2010 నుండి తేదీ : 01.07.2012 ఆమధ్య జన్మించిన అభ్యర్థులు మాత్రమే అర్హులు.

వీరశైవాగమ పాఠశాల సెలక్షన్ కమిటీ వారు సర్టిఫికెట్లను పరిశీలన చేసి, ఆమోదించిన అభ్యర్థులకు మాత్రమే రిజిష్టర్ పోస్ట్ ద్వారా ఇంటర్వ్యూ తేదీ తెలియజేయబడును. వ్రాత మరియు మౌఖిక పరీక్షలుగా ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించబడును.

ఇతర వివరములకు సెల్ : 94902 37267 లను సంప్రదించగలరు.

శ్రీ స్వామి అమ్మవార్ల సేవలో.. సం/- డి. పెద్దిరాజు, డిప్యూటి కలెక్టర్ & కార్యనిర్వహణాధికారి.



ఓర్వకల్లులో నిర్మాణంలో జైరాజ్ ఇస్పాత్ స్టీల్ ప్లాంట్



భరతుడి సారథ్యాన..

పారిశ్రామిక పరుగులు

- టీజీ భరత్‌కు పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖలు
- మంత్రులకు శాఖలు కేటాయించిన సీఎం చంద్రబాబు నాయుడు
- ఉమ్మడి కర్నూలు జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి కృషి
- టీడీపీ ప్రభుత్వంలో ఓర్వకల్లు కేంద్రంగా పారిశ్రామిక హబ్
- నిర్వీర్యం చేసిన వైసీపీ

'నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే పరిశ్రమలు తీసుకొస్తా.. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా..' ఎన్నికల్లో కర్నూలు టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన టీజీ భరత్ ఇచ్చిన హామీల్లో ఇది ప్రధానమైనది. జగన్ ప్రభుత్వంలో ఒక్క పరిశ్రమ రాలేదు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక నిరుత్సాహంతో రగిలిపోతున్న యువతరంలో టీజీ భరత్ ఇచ్చిన హామీ ఆశలు రేకెత్తించాయి. కారణం.. స్వతహాగా టీజీ భరత్ యువ పారిశ్రామివేత్త కావడం, టీజీవీ గ్రూప్ ఆఫ్ కంపెనీల జూనియర్ చైర్మన్, శ్రీ రాయలసీమ హైస్ట్రెంగ్త్, హైపో లిమిటెడ్ కంపెనీ సీఎండీగా ఉన్నారు. దేశంలోనే కాదు.. విదేశాల్లో ఉన్న ప్రముఖ పారిశ్రామికవేత్తలతో టీజీ కుటుంబానికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. దీంతో టీజీ భరత్ జిల్లాకు పరిశ్రమలు తెస్తాడు.. నిరుద్యోగ యువతకు అండగా ఉంటాడనే నమ్మకం యువతలో బలపడింది. ఆ నమ్మకమే ఓట్లుగా మారింది. భారీ మెజార్టీతో గెలిపించి కర్నూలు ఎమ్మెల్యేగా పట్టాభిషేకం చేశారు. తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలిచిన టీజీ భరత్‌కు సీఎం చంద్రబాబు తన మంత్రివర్గంలో స్థానం కల్పించారు. కీలకమైన పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి (ఇండస్ట్రీస్ అండ్ ఛాంబర్, ఫుడ్ ప్రాసెసింగ్) శాఖలు కేటాయించారు. దీంతో జిల్లా పారిశ్రామిక ప్రగతికి కొత్తరూపు వస్తుందని జిల్లా ప్రజలు ఆశిస్తున్నారు.

కర్నూలు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి):



జైరాజ్ ఇస్పాత్ స్టీల్ ప్లాంట్ బోర్డు

ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్‌కు మహర్దశ

రాష్ట్ర విభజన తరువాత అధికారం చేపట్టిన ఆనాటి టీడీపీ ప్రభుత్వంలో అప్పటి సీఎంగా చంద్రబాబు ఓర్వకల్లు దగ్గర 33 వేల ఎకరాల్లో పారిశ్రామిక వాడ (మెగా ఇండస్ట్రియల్ హబ్) ఏర్పాటు చేశారు. పలు పరిశ్రమలు ఏర్పాటు చేసేలా పారిశ్రామికవేత్తలతో ఎంఓయూ చేసుకున్నారు. 2018 మే 10న 5 వేల మందికి ఉపాధి, రూ.3 వేల కోట్లతో నిర్మించే జైరాజ్ ఇస్పాత్ లిమిటెడ్ స్టీల్ ప్లాంట్‌కు చంద్రబాబు శంకుస్థాన చేశారు. సుమారు 80 వేల మంది యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి, ఉద్యోగాలు కల్పించేలా రూ.88 వేల కోట్ల పెట్టుబడులతో కొత్త పరిశ్రమలు తీసుకొచ్చేలా ప్రణాళిక సిద్ధం చేశారు. పారిశ్రామికవేత్తలతో ఒప్పందం కూడా చేసుకున్నారు. తిరుపతి శ్రీసిటీతో సమానంగా పారిశ్రామిక కారిడార్‌గా ఓర్వకల్లును తీర్చిదిద్దుతానని ఆనాడు చంద్రబాబు స్పష్టమైన హామీ ఇచ్చారు. 2019లో ఎన్నికల్లో 'ఒక్క ఛాన్స్' అని నమ్మి జగన్‌కు ఓట్లేసి ఉమ్మడి జిల్లాలో క్లీన్‌స్వీప్ విజయం అందిస్తే.. అధికార పగ్గాలు చేపట్టగానే విధ్వంసానికి జగన్ ప్రభుత్వం పాల్పడింది. ఒక్క పరిశ్రమ కూడా రాకపోగా.. ఉన్న పరిశ్రమలు రాష్ట్ర సరిహద్దులు దాటిపోయాయి. అన్నీ వనరులు ఉన్నా ఒక్క పరిశ్రమ కూడా రాలేదు. పైగా మెగా సీడ్ పార్క్, జైన్ ఇరిగేషన్ వంటి పరిశ్రమలను రద్దు చేశారు. అయితే ఓర్వకల్లు కేంద్రంగా నాడు చంద్రబాబు నాటిన జైరాజ్ ఇస్పాత్ స్టీల్ ప్లాంట్ అనే మొక్క భారీ వృక్షంగా ఎదిగి ఫలాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉంది. అదేక్రమంలో కోవెలకుంట్ల కేంద్రంగా సిమెంట్ హబ్ ఏర్పాటు చేసి పలు ప్రముఖ సిమెంట్ కంపెనీలతో ఎంఓయూ చేసుకున్నారు. ఓ ప్రముఖ సిమెంట్ పరిశ్రమకు నాడు చంద్రబాబు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.



టీజీ భరత్‌పైనే ఆశలు

స్వతహగా పారిశ్రామివేత్త అయిన టీజీ భరత్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు కీలకమైన పరిశ్రమలు, వాణజ్య శాఖ మంత్రి బాధ్యతలు అప్పగించడంతో జిల్లా యువతరం టీజీ భరత్‌పై ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై ఆశలు పెంచుకుంటున్నారు. ఎన్నికల్లో టీడీపీ కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ప్రధానమైనది 20 లక్షల మంది యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించే 'యువగళం'. ఇది సాకారం కావాలంటే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకురావాలి. గత ప్రభుత్వంలో కియ వంటి పెద్ద పెద్ద పరిశ్రమలు తీసుకొచ్చిన ఘన చరిత్ర చంద్రబాబుకు ఉంది. అలాంటి కీలకమైన పరిశ్రమ శాఖను చంద్రబాబు టీజీ భరత్‌కు అప్పగించారంటే ఆయనపై బాబుకు ఎంత నమ్మకం ఉందో తెలుస్తోంది. అదే క్రమంలో కర్నూలు సహా కోడుమూరు, ఎమ్మిగనూరు, ఆదోని, పత్తికొండ, ఆలూరు, మంత్రాలయం.. వంటి కరువు, వలసలకు నిలయమైన ఈ ప్రాంతాల్లో కూడా పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పించాలని పలువురు కోరుతున్నారు.

జిల్లా జైలు తనిఖీ



జిల్లా జైలులో ఆహార నాణ్యతను పరిశీలిస్తున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకటశేషాద్రి

కర్నూలు(లీగల్), జూన్ 14: పంచలింగాలలోని జిల్లా జైలును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకటశేషాద్రి శుక్రవారం తనిఖీ చేశారు. జిల్లా జైలులోని రికార్డులను, ఖైదీల గదులను, వంటశాలను ఆయన తనిఖీ చేశారు. ఖైదీలకు ఇస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖైదీలు దురలవాట్ల నుంచి బైటపడి సన్మార్గంలో నడిచి మంచి పౌరులుగా మారాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మనోహర్, న్యాయవాదులు ఎం. ఆంజనేయులు, పి. వెంకటేశులు, పారా లీగల్ వలంటీర్ వరలక్ష్మి, జిల్లా జైలు అధికారులు పాల్గొన్నారు. ఆ తర్వాత ఆయన స్థానిక మహిళా జైలును కూడా తనిఖీ చేసి మహిళలకు అందిస్తున్న సదుపాయాల గురించి జైలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.

రక్తదానంతో ప్రాణదానం

రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కేజీ గోవిందరెడ్డి



కలెక్టర్ సృజన నుంచి ప్రశంసాపత్రం, మెమెంటోను అందుకుంటున్న అంజిబాబు

కర్నూలు(న్యూసిటీ), జూన్ 14: రక్తదానం ప్రాణదానంతో సమానమని, అందుకే ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కేజీ గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచ రక్తదానం సందర్భంగా పర్చా సత్యనారాయణ శతజయంతి ఉత్సవాల ముగింపులో శుక్రవారం కార్మిక కర్షక భవన్‌లో సీఐటీయూ జిల్లా కమిటి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్మికులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా గోవిందరెడ్డి మాట్లాడుతూ జీవితంలో ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలన్నారు. దేశంలో మూడు కోట్ల 50 లక్షల మందికి రక్తం అవసరం ఉండగా కేవలం రెండుకోట్ల 50 లక్షల మంది రక్తదానం చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రక్తం ఇవ్వడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు రావన్నారు. ఈ సందర్భంగా రక్తదాతలకు కలెక్టర్ డాక్టర్ జి.సృజన ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పీఎస్.రాధాకృష్ణ, కార్యదర్శి అంజిబాబు, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పి.నిర్మల, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జడ్పీటీసీ పదవికి విరుపాక్షి రాజీనామా



రాజీనామా పత్రాన్ని అందజేస్తున్న విరుపాక్షి

కర్నూలు(కలెక్టరేట్), జూన్ 14: చిప్పగిరి మండల జడ్పీటీసీ పదవికి విరుపాక్షి శుక్రవారం రాజీనామా చేశారు. కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా.జి. సృజనకు రాజీనామా పత్రాన్ని సమర్పించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఆలూరు ఎమ్మెల్యేగా విరుపాక్షి ఎన్నికయ్యారు. తనపై నమ్మకంతో జడ్పీటీసీ ఎన్నికల్లో చిప్పగిరి మండలం నుంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రజలందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ముఖ్యమంత్రి, మంత్రులను కలిసిన మల్లెల రాజశేఖర్

ఓర్వకల్లు, జూన్ 14: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పలువురు మంత్రులను టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ శుక్రవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పదవీ ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రోడ్లు భవనాలు, మౌలిక వసతులు, పెట్టుబడుల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, వ్యవసాయం, సహకార మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, రెవెన్యూ, స్టాంపులు రిజిస్ట్రేషన్ మంత్రి అనగాని సత్యప్రసాద్‌లను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



చంద్రబాబుకు, బీసీ జనార్దన్ రెడ్డితో మల్లెల రాజశేఖర్



కాంగ్రెస్‌లో చిచ్చు

- సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రెండు వర్గాలుగా చీలిక
- చెల్లాచెదురవుతున్న కింది స్థాయి క్యాడర్..
- చాయ్ దుకాణాల్లో డీసీసీ పంచాయితీలు..
- ప్రక్షాళన దిశగా పీసీసీ అడుగులు..?



కర్నూలు(అర్బన్), జూన్ 14: కాంగ్రెస్ పార్టీలో సార్వత్రిక ఎన్నికలు చిచ్చు రేపాయి. ఆధిపత్య వర్గ పోరుతో క్యాడర్ నలిగి పోతోంది. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఎంపికలో డీసీసీకి ప్రాధాన్యత లేకుండా చేశారని ఒక వర్గం మండి పడింది. మరో వర్గం జిల్లా వ్యాప్తంగా మెజార్టీ స్థానాల్లో అభ్యర్థులకు సీట్లు ఇప్పించుకుని రాష్ట్రంలోనే జిల్లాలో రెండో స్థానంలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు వేలల్లో ఓట్లు పోలయ్యేలా చూశామని ధీమా ప్రకటించుకుంటోంది. పీసీసీ అధ్యక్షురాలి తర్వాత తమకే మెజార్టీ రావడంతో తమ మాట చెల్లు బాటు కావాలనేలా వ్యవహరిస్తున్నారంటూ మరో వర్గం ఆగ్రహంతో ఉంది. కర్నూలు ఎంపీ, ఎమ్మెల్యే సీటు ఆశించి భంగపడ్డ అభ్యర్థులు డీసీసీకి మద్దతుగా నిలిచి మీటింగ్‌లు, చర్చలు చేస్తున్నారని, తమకు ప్రాధాన్యత లేకుండా చేస్తున్నారని అనే విమర్శ కూడా వినిపిస్తోంది. ఇరువర్గాలను ఒక తాటిపైకి నడిపించాల్సిన జిల్లా అధ్యక్షుడు ఒక వర్గానికి కొమ్ము కాస్తూ వర్గ విభేదాలను రచ్చకీడుస్తున్నారని కొందరు నాయకులు లోలోపల నలిగి పోతున్నారు.



సీట్ల ఎంపికలో డీసీసీ ప్రాధాన్యత ఏదీ..?

జిల్లాలో 7 అసెంబ్లీ, ఎంపీ స్థానానికి జిల్లా అధ్యక్షుడి ప్రమేయం లేకుండానే అధినాయకత్వం ఎలా సీట్ల కేటాయింస్తుందని కొందరు ప్రశ్నిస్తున్నారు. కనీసం జిల్లా అధ్యక్షుడి సొంత నియోజకవర్గంలో కూడా ఆయన సీటు దక్కించుకోలేకపోయారనే ప్రచారం ఉంది. మొదటి నుంచి పార్టీని నమ్ముకుని ఎంతో కాలంగా పని చేస్తూ వస్తున్న తమను కాదని కొత్తవారికి సీట్లు ఎలా కేటాయిస్తారని అప్పట్లో పీసీసీ అధికార ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి, పార్టీకి రాజీనామా చేశారు. ఆలూరు, ఎమ్మిగనూరు, ఆదోని నియోజవర్గాల్లో అభ్యర్థుల ఎంపీక విషయంలో కార్యాలయంలో గొడవలు, వాగ్వాదాలు చోటు చేసుకున్నాయి. ఆదోని, ఆలూరు నియోజకవర్గాల్లోని కీలక నాయకులు కూడా పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. జిల్లా అధ్యక్షుడు పీసీసీ స్థాయిలో తన అనుచరవర్గానికి కూడా ప్రాధాన్యత కల్పించుకోలేని పరిస్థితిలో ఉన్నారనే అసంతృప్తులు ఉన్నాయి. అదే సమయంలో ఆయన చాయ్ దుకాణాల్లో కూర్చుని పంచాయితీలు చేస్తే పార్టీ పరువు ఎంత వరకు నిలుస్తుందని మరి కొందరు ప్రశ్నిస్తున్నారు. ఈ పరిణామాలను జీర్ణించుకోలేని కింది స్థాయి క్యాడర్ చెల్లాచెదరై పక్క పార్టీల్లోకి జారుకుంటోంది.

జిల్లా కాంగ్రెస్‌కు.. ..ఏదీ పెద్దదిక్కు?

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పెద్ద దిక్కులేకుండా పోయిందన్న విమర్శలున్నాయి. తాజాగా ఎంపీ అభ్యర్థి తన ఇంట్లోనే కార్యాలయం ఏర్పాటు చేసుకొని రాష్ట్రంలోనే రెండో స్థానంలో ఓట్లు వచ్చేలా తనకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఒక వర్గం నాయకులే అక్కడ కనిపించడం జిల్లా కాంగ్రెస్ పార్టీలో చర్చకు దారి తీసింది. కాంగ్రెస్ పార్టీకి జిల్లాలో కార్యాలయం ఉండగా తన నివాసంలో కార్యాలయం ఏర్పాటు చేస్తే పార్టీ నాయకులు, కార్యకర్తల్లో తప్పుడు సంకేతాలు వెళ్తాయని కొందరు సీనియర్ నాయకులు చర్చించుకుంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న సమయాన ఇలాంటి సంఘటనలు తప్పుడు సంకేతాలను ప్రజల్లోకి పంపిస్తాయని అభిప్రాయ పడుతున్నారు. ఎన్నికల వేళ ఏందరో రిటైర్డు ఉద్యోగులు, పలు పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు క్యూకట్టిన విషయం తెలిసిందే. ఎన్నికలయ్యాయి కాబట్టి అధినాయకత్వం ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తుందని కొందరు రాష్ట్ర నాయకులు చెబుతున్నారు.



BUILDING RENT

NCC Office, Kurnool needs approximate 3,069 Sq Ft building for Office purpose in Kurnool Municipal limits Ph: **08518-233908**

AJL-186184

CHANGE OF NAME

I, **P.RANJITHKUMAR** (Old Name) R/o. H.No: 53/73B, King Market, Kurnool dist, AP., have changed my name as **PURI RANJEETH KUMAR** (New Name) S/o.PURI SATYANARAYANA

AJL-186413

CHANGE OF NAME

I, **BABIREDDY SUDARSAN REDDY** (Old Name) R/o.H.No:43-262-1-2, Narasingarao Peta, Kurnool dist, AP., have changed my name as **BABIREDDY SUDARSHAN REDDY** (New Name) S/o.BABIREDDY VENKATA SUBBAREDDY

AJL-186280

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్రతి **7382114647**

AJA- 189260

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటన దారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

ఎల్లార్తి దర్గా ఈవోపై దాడి

- హత్య చేసేందుకు యత్నం ● అడ్డుపడిన గ్రామస్తులు ● ఈవోకు రక్తగాయాలు



చేతికి ఉన్న రక్తగాయాలు చూపుతున్న ఈవో అబ్దుల్ రహిమాన్

హొళగుంద, జూన్ 14: ఎల్లార్తి శేక్షావలి, షాషావళి సాహెబ్ దర్గాలో వక్ఫ్‌బోర్డు తరపున ఈవోగా విధులు నిర్వహిస్తున్న అబ్దుల్ రెహమాన్‌పై ఎల్లార్తికి చెందిన రౌడీషీటర్ బోయ మల్లికార్జున, అతని అనుచరులు దాడి చేసి గాయపరిచారు. శుక్రవారం ఉదయం ఎల్లార్తి దర్గాకు జిల్లా మైనారికటీ సంక్షేమ అభివృద్ధి అధికారి సునీల్ వచ్చి, ఈనెల 21వ తేదీన విజయవాడలోని వక్ఫ్‌బోర్డు కార్యాలయంలో ఎల్లార్తి దర్గాకు సంబంధించిన వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే దర్గాకు సంబంధించిన 10 మరుగుదొడ్లు, స్నానపు గదులకు సైతం వేలంపాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దర్గా మాజీ నిర్వాహకుడు మల్లికార్జున తన స్థలంలో వాటిని నిర్మించారని, అందువల్ల అవి ప్రభుత్వానికి సంబంధించినవని, కోర్టు ద్వారా నోటీసులు పంపినట్లు తెలిపారు. వాటి తాళాలు ఇవ్వాలని అధికారులు కోరినా, ఇవ్వలేదన్నారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో కోపోద్రిక్తుడైన మల్లికార్జున దీనికంతా ఈవో కారణమంటూ ఆయనపై అధికారులందరూ చూస్తుండగా దర్గాలోనే దాడి చేశారు. ఈ దాడిలో ఈవో అబ్దుల్ రెహ్మాన్ కుడి చేతి వేళ్లకు, కాళ్లకు గాయాలయ్యాయి. గ్రామస్తులు అడ్డుకోవడంతో తనకు ప్రాణహాని తప్పిందని, లేకపోతే హత్య చేసేవాడని ఆయన ఆవేదన చెందాడు. నిందితుడిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గతంలో మల్లికార్జునపై పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ కేసు నమోదు చేయలేదని, అధికార పార్టీకి చెందిన వ్యక్తి అని, మంత్రి అనుచరుడని, పోలీసులు తన ఫిర్యాదును నీరుగార్చారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఈవో అబ్దుల్ రెహ్మాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పెద్దయ్య తెలిపారు.

విద్యార్థులతో పుస్తకాలు మోయిస్తారా?

ఇద్దరు ఎంఈవోలకు షోకాజ్ నోటీసులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కర్నూలు(ఎడ్యుకేషన్), జూన్ 14: కర్నూలు అర్బన్ మండల విద్యాశాఖ అధికారులిద్దరికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శామూయేల్ శుక్రవారం తెలిపారు. పాఠశాలల ప్రారంభం రోజున కర్నూలు ప్రభుత్వ టౌన్ మోడల్ పాఠశాలలో పాఠ్య పుస్తకాలను విద్యార్థుల చేత మోయించిన దృశ్యాన్ని ఆంధ్రజ్యోతి దినపత్రిక ప్రచురించింది. పాఠశాలలో అన్ని అసౌకర్యాలు అనే వార్తలో ఈ ఫొటోను చూసి స్పందించి కర్నూలు అర్బన్ మండల విద్యాశాఖ అధికారులు ఎస్. ప్రభావతమ్మ, విజయకుమారికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు డీఈవో తెలిపారు. వారు త్వరలో సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించారు.



గోదా గోకులాన్ని సందర్శించిన మంత్రి టీజీ భరత్



స్వాగత ర్యాలీలో అనుచరులతో టీజీ భరత్



మంత్రి టీజీ భరత్‌కు హారతులు పడుతున్న మహిళలు



గోదా గోకులంలో టీజీ భరత్ దంపతులను సత్కరిస్తున్న గోకులం ప్రతినిధులు

కర్నూలు(కల్చరల్), జూన్ 14: రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి, తొలిసారిగా కర్నూలుకు విచ్చేసిన టీజీ భరత్ ప్రప్రథమంగా గోదా గోకులం (శ్రీ గోదా రంగనాథస్వామి ఆలయం) క్షేత్రాన్ని సందర్శించారు. గోకులం చేరుకున్న టీజీ భరత్ దంపతులను, పారిశ్రామికవేత్త టీజీ శివరాజ్‌లను ఆలయ ట్రస్టు ఛైర్మన్ మారం నాగరాజు గుప్త దంపతులు మంగళవాయిద్యాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. వారు గోదాదేవి, రంగనాథస్వాములకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు టీజీ భరత్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గోకులం సభ్యుడు డాక్టర్ తల్లం నాగనారాయణ రావు, ఇల్లూరు రామయ్య, వేముల రవిప్రకాశ్, ఇటిక్యాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

టీజీ భరత్‌కు మంత్రి పదవిపై హర్షం

కర్నూలు(లీగల్): కర్నూలు ఎమ్మెల్యే టీజీ భరత్‌కు మంత్రి పదవి ఇవ్వడంపై టీడీపీ లీగల్ సెల్, కర్నూలు బార్ అసోసియేషన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా టీడీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతా జగదీష్ కుమార్ మాట్లాడుతూ టీడీపీ గెలుపు రాష్ట్ర చరిత్రలో నిలిచి పోయే విధంగా ఓటర్లు తీర్పు ఇచ్చారన్నారు. టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాసెట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ సునామి లాంటి ప్రజాతీర్పు ప్రతిపక్షాలకు చెంప పెట్టు లాంటిదన్నారు. కార్యక్రమంలో లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్‌వీ ప్రసాద్, చంద్రశేఖర్, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు పాలూరి రవిగువేరా, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి బీఎస్ రవికాంత్ ప్రసాద్, మహిళా న్యాయవాదులు సుమనారాణి, హేమలతారెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు. అనంతరం న్యాయవాదులు బార్ అసోసియేషన్ ఆవరణలో మిఠాయిలు పంపిణీ చేశారు.



టీడీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో మిఠాయిలు పంపిణీ చేస్తున్న న్యాయవాదులు



టీడీపీ జెండాతో మంత్రి టీజీ భరత్

కర్నూలు

రక్తదానానికి ముందుకు రావాలి

మండలాల్లో శిబిరాలు ఏర్పాటు చేయండి: కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్

కర్నూలు(హాస్పిటల్), జూన్ 14: యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కలెక్టర్ డా.జి. సృజన పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకులో ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ , రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరి మీద ఉందన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డా. కేజీ గోవిందరెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రతి ఏడాది 5 కోట్ల బ్లడ్ బ్యాగ్‌లు అవసరం ఉంటే కేవలం 3.5 కోట్ల బ్లడ్ బ్యాగులను మాత్రమే అందుబాటులో ఉంటున్నాయని అన్నారు. . అనంతరం రక్తదాన స్వచ్ఛంద సంస్థల రెడ్ క్రాస్ సభ్యులకు, దాతలకు కలెక్టర్, కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.సి. ప్రభాకర్ రెడ్డి, డీఎంహెచ్‌వో డా. వై.ప్రవీణ్ కుమార్, అడిషనల్ డీఎంహెచ్‌వో డా.భాస్కర్ మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలు సమాజానికి స్ఫూర్తిదాతలు

కర్నూలు(హాస్పిటల్), జూన్ 14: రక్తదాతలు సమాజానికి స్ఫూర్తి దాతలు అని కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.సి. ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి హాల్‌లో మానవతా రక్తదాతల సంఘం సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాతల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు మానవతా రక్తదాతల సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం రక్త దాతలు, స్వచ్ఛంద సంస్థల బాధ్యులకు ఆయన మెమెంటో ప్రశంసాపత్రాం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా.వై.ప్రవీణ్ కుమార్, అడిషనల్ డీఎంహెచ్‌వో డా.భాస్కర్, సీఎస్ఆర్ఎంవో డా. వెంకటేశ్వరరావు, ఏఆర్ఎంవో డా. వెంకటరమణ, కేవీ సుబ్బారెడ్డి, 17వ వార్డు కార్పొరేటర్ పద్మలత, మానవతా రక్తదాతల సంఘం కన్వీనర్ అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

విశ్వభారతి మెడికల్ కాలేజీలో..: ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా విశ్వభారతి క్యాన్సర్ హాస్పిటల్ పెంచికలపాడులో శుక్రవారం రక్తదాతలకు సన్మానం చేశారు. ఈకార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా.మున్నీరుద్దీన్ అహ్మద్, ఈఎన్‌టీ ప్రొఫెసర్ మహేంద్రకుమార్ పాల్గొని ప్రసంగించారు. అనంతరం మెడికల్ కాలేజీలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించండి

కర్నూలు(ఎడ్యుకేషన్), జూన్ 14: జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి వెంకటలక్ష్మమ్మకు ఏఐఎస్ఎఫ్ జిల్లా శాఖ వినతి పత్రం శుక్రవారం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో అందరూ పేద విద్యార్థులేనని, ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వసతి గృహాల్లో సీట్లు సంఖ్య పరిమితంగా ఉండడం వలన ప్రవేశాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న, నగర కోశాధికారి అశోక్, బాలాజి, బాషా, షఫీ పాల్గొన్నారు.

జి.పుల్లయ్య కళాశాలకు ప్రశంసాపత్రం

కర్నూలు(ఎడ్యుకేషన్), జూన్ 14: స్థానిక వెంకాయపల్లెలోని జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో బ్లడ్ డోనర్స్ డే సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో శుక్రవారం జి.పుల్లయ్య కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శంకర్ ప్రసాద్‌కు కలెక్టర్ జి.సృజన ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ప్రొఫెసర్ శశికుమార్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

● స్థానిక షైఫర్ కళాశాలలో వరల్డ్ బ్లడ్ డోనర్స్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ఏ.ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ స్టెల్లా సతీష్, ప్రిన్సిపాల్ జే.రవికుమార్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

షాదీఖానా నిర్మాణానికి కృషి

గూడూరు, జూన్ 14: గూడూరులో షాదీఖానా నిర్మాణానికి కృషి చేస్తామని నగర పంచాయతీ మాజీ చైర్మన్ కురుకుంద రామాంజనేయులు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు గజేంద్ర గోపాల్ నాయుడు అన్నారు. శుక్రవారం గూడూరు పట్టణం లో షాదీఖానాను టీడీపీ మైనార్టీ నాయకులతో కలిసి కురుకుంద రామాం జనేయులు, గజేంద్ర గోపాల్ నాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఇరవై ఏళ్ళుగా షాదీఖానా నిర్మాణం నిధులు లేక పనులు ముందుకు సాగడం లేదని, ప్రస్తుతం జిల్లా టీడీపీ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, ఎంపీ నాగరాజు సహకారంతో నిధులు మంజూరు చేయించి షాదీఖానా నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ నాయకుడు డాక్టర్ మన్నన్‌బాషా, షాషావలి, బుడ్డంగలి, పౌలు, తెలుగు శ్రీనివాసులు, నాగప్పయాదవ్, సులేమాన్, రవూఫ్ పాల్గొన్నారు.

గోవులను అమ్మితే చర్యలు

గూడూరు, జూన్ 14: బక్రీద్ పండుగ సందర్భంగా ఎవ్వరైనా గోవులను అమ్మినా, కొన్నా చర్యలు తప్పవని గూడూరు ఎస్ఐ హనుమంతయ్య హెచ్చరించారు. శుక్రవారం గూడూరులోని సంత మార్కెట్ దగ్గర ఎస్ఐ హనుమంతయ్య ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా గోవులను అమ్మకుండా ఉండుటకు సంత మార్కెట్ దగ్గర పోలీస్ పికెట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

● **ప్రశాంతంగా బక్రీద్ పండుగ జరుపుకోవాలి**

బక్రీద్ పండుగను ఆనందోత్సాహాల నడుమ ప్రశాంతంగా జరుపుకోవాలని కోడుమూరు సీఐ మన్సురుద్దీన్, గూడూరు ఎస్ఐ హనుమంతయ్య అన్నారు. శుక్రవారం గూడూరు పోలీస్ స్టేషన్‌లో హిందు, ముస్లిం మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోడుమూరు సీఐ మన్సురుద్దీన్, ఎస్ఐ హనుమంతయ్య మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా శాంతిభద్రలతకు చర్యలు తీసుకున్నామని అన్నారు.

చంద్రబాబు పాలనలో లక్షల మందికి లబ్ధి

» హర్షం వ్యక్తం చేస్తున్న పింఛన్‌దారులు, నిరుద్యోగులు, రైతులు

» ఎమ్మెల్యే గౌరు చరితకు ధన్యవాదాలు తెలుపుతున్న యువత





ఎమ్మెల్యే గౌరు చరితకు పుష్పగుచ్ఛం ఇస్తున్న నిరుద్యోగ యువత, చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కే.పార్వతమ్మ

కల్లూరు, జూన్ 14: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఐదు సంతకాలతో రాష్ట్రంలో లక్షల మందికి లబ్ధి చేకూరుతుందని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు. శుక్రవారం మాదవీనగర్‌లోని తన స్వగృహంలో రాయలసీమ విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీరాములు ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకులు, అవ్వా, తాతలు, రైతులు ఎమ్మెల్యే గౌరు చరితకు ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా గౌరు చరిత మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు సీఎం చంద్రబాబు డీఎస్సీ-16347 పోస్టుల భర్తీతోపాటు ఐదు హామీలపై సంతకాలు చేయడం శుభపరిణామమన్నారు. సామాజిక పింఛన్లు పెంపుపై వృద్ధులు, వితంతువులు, వికలాంగులు సంతోషంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకుడు రాగిరి చంద్రప్ప, అయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

● **మెగా డీఎస్సీ ఫైలుపై సంతకంపై హర్షం:** ముఖ్యమంత్రి చంద్రబాబు మెగా డీఎస్సీ ఫైలుపై తొలి సంతకం చేయడంపై నంద్యాల పార్లమెంట్ తెలుగు మహిళా అధ్యక్షురాలు కే.పార్వతమ్మ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు, పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, స్కిల్ సెన్సెస్‌పై సీఎం సంతకాలు చేయడం ఆనందంగా ఉందన్నారు.

మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు

● టీడీపీ లీగల్ సెల్



చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న న్యాయవాదులు

కర్నూలు(లీగల్), జూన్ 14: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటిల్ యాక్టును రద్దు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన మాటను నిలబెట్టుకున్నాడనీ టీడీపీ లీగల్ సెల్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక బార్ అసోసియేషన్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి బార్ అసోసియేషన్ సభ్యులు, లీగల్ సెల్ న్యాయవాదులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా లీగల్ సెల్ నాయకుడు దాసెట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం దుర్మార్గంగా ల్యాండ్ టైటిల్ యాక్టును తీసుకువచ్చిందని, న్యాయవాదులు ఎన్ని ఉద్యమాలు చేసినా కూడా ఈ చట్టాన్ని రద్దు చేయలేదన్నారు. చివరకు చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతో పేద ప్రజల హక్కులను పరిరక్షించడానికి తెలుగుదేశం ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు కేతా జగదీష్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి రవికాంత్ ప్రసాద్, టీడీపీ లీగల్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి జి.నాగముని, ప్రధాన కార్యదర్శి ఎల్‌వీ ప్రసాద్, జనసేన లీగల్ సెల్ నాయకులు సీవీ శ్రీనివాసులు, శ్రీవాత్సవ, బీజేపీ లీగల్ సెల్ నాయకులు మధుసూదన్ రెడ్డి, నరసింహులు, మనోహర్ రెడ్డి, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు వై.జయరాజు, నాగభూషణం నాయుడు, రంగా రవికుమార్, బి.చంద్రుడు, గణేష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

విష్ణువర్ధన్ రెడ్డిని కలిసిన నాయకులు



విష్ణుకు స్వామివారి చిత్రపటాన్ని ఇస్తున్న నాయకులు

గూడూరు, జూన్ 14: జిల్లా టీడీపీ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డిని గూడూరు నాయకులు కలిశారు. శుక్రవారం మాజీ కౌన్సిలర్ రఘునాథ్ ఆధ్వర్యంలో గూడూరు నాయకులు విష్ణువర్ధన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి స్వామి వారి చిత్ర పటాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, బాబురావు, వెంకటేశ్వర్లు, హనుమంతరావు, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు కురువ హనుమంతు పాల్గొన్నారు.

నగర పాలక సంస్థ ఆర్వోగా ఇజ్రాయిల్

కర్నూలు(న్యూసిటీ), జూన్ 14: నగర పాలక సంస్థ రెవెన్యూ అధికారిగా ఇజ్రాయిల్‌ను నియమించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. గతంలో ఉన్న ఆర్వో వీరస్వామి మే 31న పదవి విరమణ పొందారు. ఈ మేరకు అధికారులు సీనియారిటీ జాబితాను సిద్ధం చేశారు. ఇందులో సీనియారిటీ జాబితాను ముందువరుసలో ఉన్న ఇజ్రాయిల్‌కు రెవెన్యూ అధికారిగా నియమించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఇజ్రాయిల్ నగర మేయర్ పీసీగా విధులు నిర్వహిస్తున్నారు.

వార్డు ప్లానింగ్ సెక్రటరీలకు ఇన్‌చార్జి బాధ్యతలు

కర్నూలు(న్యూసిటీ), జూన్ 14: నగర పాలక సంస్థలో పని చేస్తున్న వార్డు ప్లానింగ్ సెక్రటరీలకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగిస్తూ కమిషనర్ భార్గవ్‌తేజ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ముగ్గురు ప్లాన్ సెక్రటరీలకు బాధ్యతలు అప్పగిస్తూ మరో ఇద్దరు ప్లాన్ సెక్రటరీలకు ఇన్‌చార్జిలుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో వార్డు సెక్రటరీ 24, 25, 85, 86, 113, 94, 57 ఇన్‌చార్జిలకు ఉత్తర్వులు జారీ చేశారు.

విద్యాకానుక కిట్లు పంపిణీ

కల్లూరు, జూన్ 14: కల్లూరు మండలం తడకనపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యాకానుక కిట్లను టీడీపీ సర్పంచు సహరాబీ, విద్యాకమిటీ చైర్మన్ పర్వీన్ విద్యార్థులకు పంపిణీ చేశారు. శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు అధ్యక్షతన చేపట్టిన ఈ కార్యక్రమానికి సర్పంచు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జనసేన నాయకుడు సలాం, మహిళా సంఘం మాజీ అధ్యక్షురాలు జుబేదాబీ, టీచర్లు పాల్గొన్నారు.

గూడూరు: గూడూరు జడ్పీ ఉన్నత పాఠశాల (బాలురు)లో విద్యార్థులకు కిట్లను శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు సురేష్ బాబు పంపిణీ చేశారు. ఈసందర్భంగా హెచ్ఎం సురేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సదుపాయాలను విద్యార్థులు ఉపయోగించుకోని క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జర్నలిస్టులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి



ఉచిత వైద్యశిబిరంలో పాల్గొన్న ఎంపీ నాగరాజు, జర్నలిస్టులు

కర్నూలు(కలెక్టరేట్), జూన్ 14: ప్రతి జర్నలిస్టు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కర్నూలు పార్లమెంటు సభ్యుడు బస్తిపాటి నాగరాజు అన్నారు. శుక్రవారం జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఫోటో వీడియో జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు జయమ్మ, రాఘవేంద్ర, మీసాల రామస్వామి, కేవీ సుబ్బారెడ్డి, గంగాధర్ రెడ్డి, డా.మనోజ్, దిలీప్, శ్రీనివాసులు, చిన్నయ్య పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతతో పనిచేయాలి: ఎమ్మెల్యే

సి.బెళగల్, జూన్ 14: అధికారులు బాధ్యతతో పనిచేయాలని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పని చేస్తున్న సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం ఎమ్మెల్యేని కలిసి శాలువ, పూలమాలలతో సత్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దస్తగిరి మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.

అదనపు ఫీజుల వసూళ్లను అరికట్టాలి

కర్నూలు(ఎడ్యుకేషన్), జూన్ 14: ప్రైవేటు పాఠశాలల్లో సీట్లు కేటాయించిన విద్యార్థుల నుంచి యాజమాన్యాలు అదనపు ఫీజులు వసూలు చేస్తున్నాయని, దానిని అరికట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్‌ను పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి రాజేష్ కోరారు. శుక్రవారం డీఈవో కార్యాలయంలో డీఈవో శామ్యూల్‌కు పీడీఎస్‌యూ నాయకులు వినతి పత్రం అందజేశారు. విద్యాహక్కు చట్టంలో భాగంగా పేద పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలో 25 శాతం సీట్లు ఇవ్వా లని సుప్రీం కోర్టు ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఈ ప్రకారమే దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు నిబంధనల మేరకు సీట్లు కేటాయించారన్నారు. ప్రభుత్వం కేటాయించిన ఫీజు కంటే అదనంగా ఒక్కొక్క విద్యార్థి నుంచి రూ.10వేల నుంచి రూ.20 వేల వరకు చెల్లించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు ఒత్తిడి చేస్తున్నట్లు వారు వివరించారు. రాజు, రమేష్, తిరుపాలు, విజయ్ పాల్గొన్నారు.

ఓర్వకల్లు వైసీపీ ఉప సర్పంచ్ రాజీనామా

ఓర్వకల్లు, జూన్ 14: ఓర్వకల్లు వైసీపీ ఉప సర్పంచ్, 2వ వార్డు మెంబర్ నాగేశ్వరమ్మ తమ రాజీనామా పత్రాన్ని శుక్రవారం ఎంపీడీవో మల్లేశ్వరి, ఈవో ఆర్‌డీ సుబ్బరాయుడుకు అందజేశారు. తన వ్యక్తిగత కారణాల రీత్యా తాను రాజీ నామా చేస్తున్నట్లు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కల్లూరు, జూన్ 14: నగరంలో విద్యుత్ లైన్ల మరమ్మతు పనుల్లో భాగంగా సి.క్యాంప్, కల్లూరు ఎస్టేట్ సెక్షన్ల పరిధిలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కర్నూలు డివిజన్ ఈఈ పి.ఓబులేసు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడో శనివారం ఉదయం 9గంటల నుంచి ఒంటి గంట వరకు ఆయా సెక్షన్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ కోత ఉంటుందని ఏడీఈ రాజేంద్రబాబు తెలిపారు.

గౌరు దంపతులను కలిసిన టీడీపీ నాయకులు



గౌరు దంపతులను సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

ఓర్వకల్లు, జూన్ 14: మండలంలోని హుశేనాపురం గ్రామ టీడీపీ మండల తెలుగు యువత అధ్యక్షుడు రాము ఆధ్వర్యంలో శుక్రవారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డిలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రజాక్, హరీష్, వంశీ, అసర్, రామక్రిష్ణ పాల్గొన్నారు.

కల్లూరు: ఎమ్మెల్యే గౌరు దంపతులను రాయలసీమ యూనివర్సిటీ వీసీ సుధీర్‌ప్రేమ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం స్థానిక మాధవీనగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో గౌరు దంపతులకు బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రులను కలిసిన బొగ్గుల, విష్ణు

కర్నూలు(రూరల్), జూన్ 14: మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, టీజీ భరత్‌ను కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కోడుమూరు నియోజకవర్గం ఇన్‌చార్జి విష్ణువర్ధన్‌రెడ్డిలు అభినందనలు తెలిపారు. శుక్రవారం విజయవాడలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని, కర్నూలులో మంత్రి టీజీ భరత్‌ను కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం జిల్లాకు తొలిసారిగా వచ్చిన టీజీ భరత్‌ను కలిసి సన్మానించారు.

ఒలంపిక్ డే సంబరాలను విజయవంతం చేద్దాం

కర్నూలు(స్పోర్ట్స్), జూన్ 14: ఒలంపిక్ డే సంబరాలను విజయవంతం చేద్దామని ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ బాషా పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఎస్ఎంబీ కార్యాలయంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడల సాధన అవసరమన్నారు. కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.రామాంజనేయులు, క్రీడా సంఘాల ప్రతినిధులు దాసరి సుధీర్, గంఆధర్, నాగరత్నమయ్య, వంశీ, వెంకటేశ్, నబీ సాహేబ్, చిన్న సుంకన్న, సువర్ణ, జైపాల్, షేక్షావలి, షకీల్ క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

రోడ్ రేస్ ప్రారంభం: ఒలంపిక్ డే సంబరాల్లో భాగంగా శుక్రవారం ఉదయం నగరంలోని బీ.క్యాంపులో పురుషులు, మహిళల విభాగాల్లో రోడ్డు రేసు ప్రారంభమైంది. మాంత్రో ఎలక్ట్రికల్ ఆటో మేనేజర్ చంద్రశేఖర్ రోడ్ రేస్‌ను ప్రారంభించారు. జిల్లా క్రీడాభివృద్ధి అధికారి భూపతిరావు, కంటి వైద్య నిపుణుడు చంద్రశేఖర్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.రామాంజనేయులు అథ్లెటిక్ అసోసియేషన్ అడ్వైజర్ సి.హర్షవర్ధన్, గంగాధర్, క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం విజేతలకు పతకాలు అందజేశారు.

కానిస్టేబుల్‌పై వేధింపుల కేసు నమోదు

కర్నూలు, జూన్ 14: ఏపీఎస్పీ బెటాలియన్ కానిస్టేబుల్ గోవిందరాజులపై వేధింపుల కేసు నమోదు చేసినట్లు నాలుగో పట్టణ సీఐ శంకరయ్య తెలిపారు. ఝూన్సీలక్ష్మీ అనే మహిళకు భర్త చనిపోవడంతో ఏపీఎస్పీ బెటాలియన్‌లో కొద్ది రోజుల క్రితం జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం వచ్చింది. ఇదే బెటాలియన్‌లో పని చేస్తున్న కానిస్టేబుల్ గోవిందరాజులు ఆమెను నిత్యం వేధించేవాడు. ఈ నేపథ్యంలో ఆమె ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో ఆయనను సస్పెండ్ చేశారు. సస్పెండ్ అయిన తర్వాత కూడా ఆమెను వెంట పడి వేధిస్తుండటంతో శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



పట్టణ అభివృద్ధిలో మార్పు కనిపించాలి


ఎమ్మెల్యే పార్థసారథిని కలిసిన మున్సిపల్ కమిషనర్, సిబ్బంది

ఆదోని టౌన్, జూన్ 14: పట్టణ ప్రజలకు అందుతున్న మౌలిక వసతుల విషయంలో వారం రోజులలోగా తనకు మార్పు కనిపించాలని ఎమ్మెల్యే డా పార్థసారధి అన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం శుక్రవారం మొదటిసారిగా ఆదోని పట్టణానికి వచ్చిన ఆయనను మునిసిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, ఎంఈ వెంకటచలపతి, అసిస్టెంట్ సిటీ ప్లానర్, ఆర్వో అస్లాం ఇతర సిబ్బంది మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిసి బొకేలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారంలో పట్టణంలో పేరుకపోయిన ప్రధాన సమస్యలను తాను గమనించానని, వాటి పరిష్కారం పైనే తాను మొదటగా దృష్టిని సారిస్తానని అన్నారు. త్వరలో మున్సిపల్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి, పట్టణ సమస్యలను సమీక్షిస్తానని అన్నారు.

ఎమ్మెల్యేకు అండగా ఉంటాం

ఆదోని టౌన్, జూన్ 14: పట్టణ అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్న ఎమ్మెల్యే పార్థసారధికి అన్ని బీసీ కులసంఘాలు అండగా ఉంటాయని బీసీ సంఘం ఆదోని డివిజన్ అధ్యక్షుడు మరియాని చెన్నబసప్ప అన్నారు. శుక్రవారం స్థానిక మంగళ ఆంజనేయస్వామి దేవాలయంలో బీసీ కుల సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్థసారధి తక్కువ కాలంలో అభివృద్ధి చేసి చూపిస్తారన్న సమ్మకం ఉందన్నారు. అనంతరం బీజేపీ రాష్ట్ర నాయకులు విట్టా రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో రమేష్ ఆచారి, ఎస్సీ రంగస్వామి, కొండే పంపాపతి, సోమశేఖర్, కన్నే జగదీష్, వాల్మీకి రాముడు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి సహకరించండి


ఎంపీకి వినతి పత్రం ఇస్తున్న టీడీపీ నాయకులు

మద్దికెర, జూన్ 14: ఎంపీ నిధులతో మద్దికెర మండల అభివృద్ధికి సహకరించాలని జిల్లా టీడీపీ కార్యదర్శి గూడూరు ధనుంజయుడు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు పి.పురుషోత్తం చౌదరి అన్నారు. శుక్రవారం కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజును వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను వివరించారు. కార్యక్రమంలో పెరవలి రామాంజనేయులు, ప్రభాకర్, శాంతిరెడ్డి, ప్రకాష్, నాగరాజు, రమేష్ పాల్గొన్నారు.

● **తుగ్గలి:** వెనుకబడిన ప్రాంతమైన పత్తికొండను అభివృద్ధి చేయాలని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బత్తిన వెంకట్రాముడు అన్నారు. శుక్రవారం కర్నూలులో ఎంపీ నాగరాజును సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మె వెంకటేష్, వెంకటస్వామి, బత్తిన కిరణ్, కడమకుంట్ల లింగన్న, తులసి నాయక్ తదితరులు ఉన్నారు.

● **ఆలూరు రూరల్:** టీడీపీతోనే కురువలకు సముచిత స్థానం ఉంటుందని కురవ సంఘం తాలూకా నాయకుడు టీడీపీ రైతు సంఘం తాలూకా అధ్యక్షులు కమ్మరచేడు దేవేంద్రప్ప అన్నారు. శుక్రవారం ఆలూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో అరికెర ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ, కుమార్, మంగన్న, శేకన్న, తిక్కన్న పాల్గొన్నారు.

● **ఆదోని (అగ్రికల్చర్):** మాదాసి కురువ, మాదారి కురువలను ఎస్సీ జాబితాలో చేర్చేందుకు కృషి చేయాలని టీడీపీ వాణిజ్య విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కురువ మల్లికార్జున కోరారు. శుక్రవారం కర్నూలులో ఎంపీ బస్తిపాటి నాగరాజును మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.

బక్రీద్‌ను ప్రశాంతంగా జరుపుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ సీతారామయ్య

ఎమ్మిగనూరు టౌన్, జూన్ 14: బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డీఎస్పీ సీతారామయ్య అన్నారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శేషారెడ్డి, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, సీఐలు మధుసూదన్‌రావు, మోహన్‌రెడ్డి, ఎస్ఐలు రమేష్, శరత్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

అనుమతి ఉన్న మందులే అమ్మాలి

తుగ్గలి, జూన్ 14: ఫర్టిలైజర్స్ దుకాణాల్లో ప్రభుత్వ అనుమతులు ఉన్న మందులను మాత్రమే అమ్మాలని మండల వ్యవసాయాధికారి పవన్ కుమార్ అన్నారు. శుక్రవారం తుగ్గలిలో ఫర్టిలైజర్స్ షాపులను ఆయన తనిఖీ చేశారు. రసాయనక మందులను రైతులకు ఎక్కువ ధరలకు అమ్మరాదని, ఎక్కువ మోతాదులో ఇవ్వకూడదన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకపోతే షాపులను సీజ్ చేస్తామన్నారు.

హంపా నుంచి కొత్తపల్లికి రోడ్డు వేయాలి

మద్దికెర, జూన్ 14: మండల పరిధిలోని హంపా గ్రామం నుంచి వయా బొమ్మనపల్లి మీదుగా కొత్తపల్లికి రోడ్డు వేయాలని బొమ్మనపల్లి సర్పంచ్ బొమ్మనపల్లి ఆంజనేయులు, ఎంపీటీసీ విజయలక్ష్మి, రంగస్వామి, పత్తికొండ మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ అశోక్ కుమార్ కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మూడు గ్రామాల ప్రజలు, రోడ్డు సౌకర్యం లేకపోవడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.

రాకపోకలు ఎలా..?

● **గుంతకల్లు నుంచి వెళ్తున్నాం**


మద్దికెర రైల్వేస్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలపడం లేదు. ప్యాసింజర్ రైళ్లు మరమ్మతుల పేరుతో నిలిపివేశారు. దీంతో గుంతకల్లు వెళ్లి ప్రయాణాలు చేస్తున్నాం. చాలా ఇబ్బందిగా ఉంది.
- వీరేష్, జీఎన్ పేట



● **సంతకాలు సేకరిస్తున్నాం**


మద్దికెర రైల్వేస్టేషన్ నుంచి డోన్ వయా కర్నూలు కాచిగూడ, నంద్యాల, విజయవాడకు రైళ్లు నడపాలని సంతకాల సేకరణ చేస్తున్నాం. ఉన్న ఫలంగా రైళ్లు నిలిపివేయడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.
- సునీల్ కుమార్

● 80 రోజులుగా నడవని ప్యాసింజర్ రైళ్లు
● మరమ్మతుల పేరుతో కాలయాపన
● ఇబ్బందుల్లో 20 గ్రామాల ప్రజలు
● పునరుద్ధరించాలని కోరుతున్న వైనం

● **రైళ్లు రద్దు చేస్తారేమో**


గత మూడేళ్ల నుంచి మద్దికెర నుంచి రైళ్లు కర్నూలు, కాచిగూడ ప్రాంతాలకు నడపకపోవడం చూస్తుంటే.. రైళ్లను రద్దు చేస్తారేమోనన్న అనుమానాలు కలుగుతున్నాయి. దాదాపు 80 రోజులుగా రైళ్లను నడపకపోతే సామాన్యుల పరిస్థితి ఎలా?. రైళ్ల కొనసాగింపు కోసం అవసరమైతే న్యాయం పోరాటం చేస్తాం.
- నెట్టికంటయ్య, న్యాయవాది


ఎంపీని కలిసిన టీడీపీ నాయకులు

మద్దికెర, జూన్ 14: ఎన్నో ఏళ్లుగా తిరుగుతున్న ప్యాసింజర్ రైళ్లు తిరగడం లేదు.. ఎక్స్‌ప్రెస్ రైళ్లు రాకపోకలు సాగిస్తున్నా మద్దికెర స్టేషన్‌లో మాత్రం ఆగడం లేదు. దీంతో 20 గ్రామాల ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. గుంతకల్లు నుంచి మద్దికెర మీదుగా వయా డోన్, కర్నూలుకు ఉదయం 5.30 గంటలకు, 7 గంటలకు వయా డోన్ మీదుగా కర్నూలు నుంచి కాచిగూడకు ప్యాసింజర్ రైలు నడిచేది. అలాగే గుంతకల్లు నుంచి మద్దికెర మీదుగా డోన్, నంద్యాల విజయవాడకు ఉదయం ఒక రైలు, మధ్యాహ్నం ఒక రైలు నడిచేవి. అలాగే సాయంత్రం మద్దికెర నుంచి 7 గంటలకు ఒక రైలు, 5 గంటలకు ఒక రైలు ప్యాసింజర్ రైలు కర్నూలుకు, నంద్యాలకు వెళ్లేవి. అయితే.. తెలంగాణలోని మహబూబ్‌నగర్‌లో రైల్వే పనులు జరుగుతున్నాయని 80 రోజులుగా రైళ్లను నిలుపుదల చేడయంతో 20 గ్రామాల ప్రజలు అల్లాడిపోతున్నారు. విజయవాడ, అమరావతి, హౌరా, కాచిగూడ ఎక్స్‌ప్రెస్ రైళ్లు తిరుగుతున్నా గత నాలుగేళ్ల నుంచి మద్దికెర రైల్వే స్టేషన్‌లో నిలపడం లేదు. దీంతో 20 గ్రామాలకు ప్రజలకు ప్రయాణ కష్టాలు తప్పడం లేదు. మద్దికెర నుంచి కర్నూలుకు కేవలం రూ.30 మాత్రమే రవాణా చార్జీ, అదే ఆర్టీసీ బస్సులో వెళ్లాంటే నగటు ఒక మని షికి రూ.130 ఖర్చు అవుతుంది. మరమ్మతుల పేరుతో రోజుల తరబడి కాలయాపన చేయడం చూస్తుంటే.. ఈ రైళ్లను రద్దు చేస్తారా అన్న సందేహం కలుగుతోంది. ఈ మేరకు కర్నూలు పార్లమెంటు సభ్యుడు బస్తిపాటి నాగరాజు ను జిల్లా టీడీపీ కార్యదర్శి గూడూరు ధనుంజయుడు కలిసి రైళ్ల రాకపోకలను పునరుద్ధరించాలని, ఎక్స్‌ప్రె స్ రైళ్లను ఆపాలని శుక్రవారం వినతి పత్రం కూడా అందజేశారు. 80 రోజులుగా రైళ్ల రాకపోకలు నిలిచి పోవడంతో సామాన్యులు గుంతకల్లు పట్టణానికి వెళ్లి పట్టణ ప్రాంతాలకు ప్రయాణం సాగిస్తున్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా హైదరాబాదు, బెంగళూరు, విజయవాడ ప్రాంతాల్లో చదువుతోపాటు వ్యాపారాలకు సంబంధించి సరుకులు తెచ్చుకుంటుంటారు. రైళ్ల రాకపోకలు నిలిచిపోవడంతో దిక్కుతోచని పరిస్థితి ఎదుర్కొంటున్నారు. మద్దికెర రైళ్ల సమస్యలపై గుంతకల్లు డీఆర్‌ఎంకు వినతి పత్రం ఇచ్చారు. ఇప్పటికైనా రైల్వే అధికారులు స్పందించి వెంటనే కనీసం రెండు రైళ్లనైనా పునరుద్ధరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం


గోనెగండ్లలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న టీడీపీ నాయకులు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్

గోనెగండ్ల, జూన్ 14: ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీపై తొలి సంతకం చేయడంపై శుక్రవారం టీడీపీ నాయకులు ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అంతకు ముందు పార్టీ కార్యాలయం దగ్గర సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్, తిరుపతయ్యనాయుడు, రమేష్‌నాయుడు, బేతాల బడేసా, రామాంజినేయులు, నూరహ్మద్, రఫీ, ఫక్రుద్దీన్, భారతం రహంతుల్లా టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న చంద్రబాబు

ఆలూరు, జూన్ 14: ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలబెట్టుకున్నారని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ అన్నారు. శుక్రవారం ఆలూరు టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకం డీఎస్సీ ద్వారా 16 వేలకు పైగా ఉపాధ్యాయ నియామకాలు చేసేందుకు చర్యలు చేపట్టారన్నారు. సమావేశంలో డేగులపాడు సర్పంచ్ నీలకంఠ, నాయకులు బసవరాజు, టీడీపీ నాయకులు సురేంద్ర, కురువ హనుమప్ప, డాక్టర్ నెట్టెప్ప, కురవ దేవేంద్రప్ప, నారాయణ, రాము యాదవ్, నాగరాజు, బాపురం నాగేంద్ర, గుండయ్య స్వామి, బొగ్గు రాముడు, ఆంజనేయ్య, శేకన్న పాల్గొన్నారు.

ల్యాండ్ టైటిలింగ్ రద్దు పట్ల సంబరాలు

పత్తికొండ, జూన్ 14 : ఏపీ ల్యాండ్‌టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జీవోపై సంతకం చేయడం పట్ల పత్తికొండలో న్యాయవాదులు సంబరాలు చేసుకున్నారు. స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయంలో టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి సురేష్‌కుమార్ నేతృత్వంలో కేక్ కట్ చేశారు. బార్ సభ్యులు రంగస్వామి, మహేష్, మైరాముడు, సత్యనారాయణ, చంద్రశేఖర్ నాయుడులు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేయడం హర్షణీయమన్నారు.

● **మంత్రాలయం, జూన్ 14:** ముఖ్యమంత్రిగా తొలి సంతకం మెగా డీఎస్సీ, రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు, మూడో సంతకం పింఛన్లు రూ.4వేలు పెంచుతూ సంతకం చేసి సీఎం చంద్రబాబు మాట నిలబెట్టుకున్నారని మంత్రాలయం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి అన్నారు. శుక్రవారం మాధవరం తన నివాసంలో కోసిగి, పెద్దకడుబూరు మండలాల టీడీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. సమావేశంలో రఘునాథరెడ్డి, రామక్రిష్టారెడ్డి, రాకేష్ రెడ్డి, పల్లెపాడు ముత్తురెడ్డి, రామిరెడ్డి, పెద్దకడుబూరు మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, ఏసేబు, బీమిరెడ్డి, నాగరాజు, కేశన్న, బొజ్జప్ప పాల్గొన్నారు.

టీడీపీలోనే మాదిగలకు సముచిత న్యాయం

మంత్రాలయం, జూన్ 14: రాష్ట్రంలో మాదిగలకు టీడీపీతోనే సముచిత న్యాయం లభించిందని జైభీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి గర్జి హనుమన్న అన్నారు. శుక్రవారం మంత్రాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంత్రివర్గంలో మాదిగలకు పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో జైభీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు శాంతిరాజు, సురేష్, ఏసేబు, రాజు, వీరేష్, చిన్న, ప్రేమరాజు, నరసింహులు, సన్ని, రాజు పెద్ద సంఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.


సంబరాల్లో న్యాయవాదులు


తెలుగు తమ్ముళ్లకు మిఠాయిలు తినిపిస్తున్న రాఘవేంద్రరెడ్డి

మొదలైన సుపరిపాలన

పెద్దకడుబూరు, జూన్ 14: ప్రజలకు ఇచ్చిన ఐదు హామీలపై నారా చంద్రబాబు నాయుడు సంతకంతో సుపరిపాలన ప్రారంభమైందని టీడీపీ తెలుగు రాష్ట్ర రైతు సంఘం అధికార ప్రతినిధి రమాకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దకడుబూరులోని వారి స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మోగా డీఎస్సీ, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు, ఫించన్లు రూ.4 వేలకు పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, స్కిల్ సెన్సెస్‌పై చంద్రబాబు సంతకాలు చేశారని అన్నారు. కార్యక్రమంలో మల్లికార్జున, మీసేవ ఆంజనేయులు, బొగ్గుల తిక్కన్న, బొగ్గుల నరసన్న పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను సీఎం నెరవేరుస్తారు

ఎమ్మిగనూరు రూరల్, జూన్ 14: సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలను కచ్చితంగా నెరవేరుస్తారని తెలుగు యువత నాయకులు బోడబండ సురేష్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మేనిఫెస్టోలో పొందుపరిచిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా తొలిరోజే 5 హామీలపై సంతకాలు చేసిన ఘనత ఒక్క చంద్రబాబుకే దక్కిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వంద శాతం న్యాయం చేస్తారని ఆయన తెలిపారు.

ఆదోనిలో భారీ వర్షం

● జలమయమైన రహదారులు
● పొంగి పార్లిన డ్రైనేజీలు




వర్షపు నీటితో నిండిపోయిన రైల్వే స్టేషన్ రోడ్డు

ఆదోని (అగ్రికల్చర్), జూన్ 14: ఆదోని పట్టణంలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. వర్షానికి రహదారులన్నీ జలమయమయ్యాయి. డ్రైనేజీలు పొంగి పొర్లాయి. రైల్వేస్టేషన్ రహదారిలోని క్లబ్ రోడ్డు, గీతా మార్కెట్, సట్టా బజార్, శ్రీనివాస్ భవన్ రహదారి వర్షపు నీటితో జలమయమయ్యాయి. వాహనదారులు, పాదాచారులు వర్షపు నీటిలో వెళ్లేందుకు అవస్థలు పడ్డారు. దాదాపు గంటపాటు కురిసిన వర్షానికి అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీలు పొంగిపొర్లాయి. గతవారం నుంచి కురుస్తున్న వర్షాలకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విత్తనాలు, ఎరువుల కోసం దుకాణాల వద్ద సందడి నెలకొంది.

పట్టుబడిన కర్ణాటక మద్యం

కోసిగి, జూన్ 14: కోసిగి సెబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సెబ్ పోలీసులు విస్తృత దాడులు నిర్వహించగా కర్ణాటక మద్యం పట్టుబడింది. 15 బాక్సుల్లో 1440 డిస్పాప్ ఒరిజినల్ చాయిస్ డీలక్స్ విస్కీ టెట్రా ప్యాకెట్లను, ఒక ద్విచక్రవాహనం పట్టుకు ని సీజ్ చేసి తరలిస్తున్న వెంకన్న, హరికృష్ణలపై కేసు నమోదు చేశామని సెబ్ సీఐ మహబూబ్ బాషా, ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. కర్ణాటక మద్యం తర లించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఎమ్మిగనూరు టౌన్, జూన్ 14 : ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన తెలుగు పెద్ద వీరయ్య (39) చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. సోగనూరు రోడ్డులో నివాసం ఉంటున్న తెలుగు పెద్ద వీరయ్య గద్వాల జిల్లా అనంతపురం గ్రామంలో ఉంటున్న చెల్లెలు వద్దకు వెళ్లి తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురయ్యాడు. బంధువులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందాడు.

రాఘవరాయడికి స్వర్ణ కవచ సమర్పణ సేవ

మంత్రాలయం, జూన్ 14: వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల మధ్య రాఘవ్రేంద స్వామి మూల బృందావనానికి బంగారు కవచం సమర్పణ సేవ చేశారు. శుక్రవారం జ్యేష్ఠ అష్టమి శుభదినాన్ని పురస్కరించుకొని మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థుల ఆశీస్సులతో మఠం పండితులు బృందావనానికి సుప్రభాతం, నిర్మల విసర్జనం, క్షీరాభిషేకం, తులసి అర్చన, విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. బంగారు, వెండి, పట్టు వస్త్రాలు, బెంగళూరు నుంచి తెచ్చిన ప్రత్యేక పుష్పాలు, బంగారు కవచంతో చూడ ముచ్చటగా అలంకరించారు.

మఠానికి రూ.2.48 లక్షల విరాళం

మంత్రాలయం, జూన్ 14: మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠానికి బెంగళూరుకు చెందిన మునిస్వామి అనే భక్తుడు రూ.లక్ష, ముంబయికి చెందిన అజ్ఞాత భక్తుడు రూ. లక్ష, అనిల్ అనే భక్తుడు శాశ్వత సేవకు రూ.48 వేలు విరాళంగా ఇచ్చినట్లు మఠం ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్లు ఎస్‌కే శ్రీనివాసరావు, వెంకటేష్ జోషిలు తెలిపారు. శుక్రవారం వేర్వేరు సమయాల్లో కుటుంబ సమేతంగా రాఘవేంద్ర స్వామిని దర్శించుకుని రూ.2.48 లక్షల చెక్కులను విరాళం ఇచ్చినట్లు తెలిపారు.

పెట్రోల్ ధరలు తగ్గించాలి

ఎమ్మిగనూరు, జూన్14: కొత్తగా అధికారంలోకి వచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో కార్మికులను దృష్టిలో ఉంచుకొని పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని సీఐటీయూ తాలుకా అధ్యక్ష, కార్యదర్శులు గోవిందు, రాముడు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆటో యునియన్ సమావేశం కార్యదర్శి రాజు అధ్యక్షతన నిర్వహించారు. కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు సాబీర్, సోమేశ్వర నాయుడు, రహం తుల్లా, శివశంకర్, శివ, ఈరన్నగౌడ్‌లు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

గోనెగండ్ల, జూన్ 14: గోనెగండ్లలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ హైమావతి, అడ్వకేట్ చంద్రశేఖర్ చర్యలు తీసుకుంటున్నారు. ఇందులోభాగంగా శుక్రవారం గాజులదిన్నె ప్రాజెక్టులో గతంలో వేసిన నీటి బోరును వాడకంలోని తీసుకువచ్చి ఆ నీటిని ఎస్ఎస్ ట్యాంక్‌కు మళ్లించారు. కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ నజీర్‌సాహెబ్, బేతాలబడేసా, రామాంజినేయులు, బాబునాయుడు, నూరహ్మద్, హరి పాల్గొన్నారు.

సంస్కృత విద్యార్థులకు గోల్డ్ మెడల్

మంత్రాలయం, జూన్ 14: మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గురుసార్వభౌమ సంస్కృతి విద్యాపీఠం చెందిన పీఎస్ రాఘవేంద్ర బాల సుబ్రహ్మణ్యంలకు గోల్డ్ మెడల్‌ను అందజేశారు. శుక్రవారం బెంగళూరులో ద్వైత వేదాంత కర్ణాటక సంస్కృతంలో ఎంఏ పూర్తి చేసిన సందర్భంగా గోల్డ్ మెడల్స్ ప్రశంసాపత్రం అందజేశారు.

పాఠశాలలకు కిట్ల తరలింపు

పెద్దకడుబూరు, జూన్ 14: పెద్దకడబూరు మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న 43 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు స్టూడెంట్ కిట్స్‌ను ఎంఈవో-2 రామమూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి 9,864 పాఠశాల కిట్లు వచ్చాయని అన్నారు. వీటిని త్వరలోనే అన్ని పాఠశాలలకు సరఫరా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు, పీఈటీలు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలో సీట్లు పెంచాలి

ఆస్పరి, జూన్ 14: జిల్లా వ్యాప్తంగా ఉన్న కస్తూర్బా పాఠశాలలో అడ్మిషన్లతోపాటు అదనంగా సీట్లు పెంచాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శులు ఈశ్వర్, రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కేజీబీవీ పాఠశాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కో పాఠశాలకు 20 సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆలూరు, ఆదోని, మంత్రాలయం, పత్తికొండ లాంటి ప్రాంతాల్లో అనేక మంది మహిళలు డ్రాపౌట్స్ ఉన్నారని, వారందరికీ కేజీబీవీలో చదువుకునే అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు వీరేష్, రంగస్వామి, శ్రీకాంత్, ధనుంజయ, సుధాకర్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు

గోనెగండ్ల, జూన్ 14: ప్రస్తుతం సీజనల్ వ్యాధులు, దోమలు ప్రబలే సీజన్ కావడతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ సాయిబాబా కోరారు. శుక్రవారం గోనెగండ్లలోని కేజీబీవీ స్కూల్, మోడల్ స్కూల్, బీసీ బాలికల హాస్టల్ వద్ద దోమల నివారణ మందును పిచికారి చేశారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌వో హనుమంతు, పరమేష్, ఆశావర్కర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పండ్ల తోటల సాగుపై దృష్టి సారించాలి

తుగ్గలి, జూన్ 14: రైతులు పండ్ల తోటల సాగుపై దృష్టి సారించాలని ఏపీడీ ఫక్కీరప్ప అన్నారు. శుక్రవారం తుగ్గలి ఏపీవో కార్యాలయంలో ఆయన మాట్లాడారు. మండలంలో దాదాపు 600 ఎకరాల్లో పండ్ల తోటలు సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో క్లస్టర్ టీఏ గంగన్న, టీఏలు ప్రదీప్, రామాంజనేయులు, రాజశేఖర్, ఫరీదప్ప, రామక్రిష్ణ పాల్గొన్నారు.

● **మద్దికెర:** మండలంలోని వ్యవసాయ తోటల రైతులు పండ్ల తోటల పెంపకానికి ఏర్పాట్లు చేసుకోవాలని, అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఏపీడీ ఫక్కీరప్ప అన్నారు. శుక్రవారం స్థానిక ఉపాధి కార్యాలయంలో టీఏ, ఎఫ్ఏలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.


వ్యాస్కులార్ క్లినిక్
డా. అనూప్ టి
MBBS, MS, MCH వ్యాస్కులార్ సర్జరీ | HOD - వ్యాస్కులార్ సర్జరీ
తేది: Sunday, 16th June, 2024
సమయం: 10.00 am to 2.00 pm
చిరునామా: స్టార్ నర్సింగ్ హోమ్
దుర్గ రైస్ మిల్ ఎదురుగా ఎమ్మిగనూరు రోడ్, ఆదోని.
వాస్కులర్ క్లినిక్‌కి ఎవరు హాజరు కావాలి?
మీరు ఈ క్రింది వాటిలో దేనితోనైనా బాధపడుతుంటే:
▪ కాలు నొప్పి, పట్టేయటం లేదా బలహీనత కలిగినవారు
▪ కాళ్ళలో వాపు లేదా రంగు మారడం
▪ అనారోగ్య సిరలు లేదా స్పైడర్ ఎరలు (వెరికోజ్ వీన్స్ లేదా స్పైడర్ వీన్స్)
▪ కాళ్ళు లేదా చేతులు తిమ్మిరి లేదా జలదరింపు
▪ కాళ్లపై గాయాలు లేదా పుండ్లు నయం కానప్పుడు
▪ పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్ (PAD)
▪ డీప్ వెయిన్ థ్రాంబోసిస్ (DVT)
▪ అన్యూరిజమ్స్
▪ కరోటిడ్ ఆర్టరీ డిసీజ్
▪ వెరికోజ్ వీన్స్
స్టార్ నర్సింగ్ హోమ్ : 98852 27899
మరిన్ని వివరాల కోసం, సంప్రదించండి : +91 95506 64066
ప్లాట్ నం: 3 & 4, సాదరమంగళ ఇండస్ట్రియల్ ఏరియా, ఆఫ్ వైట్‌ఫీల్డ్ మెయిన్ రోడ్, ITPL ఎదురుగా, వైట్ ఫీల్డ్, బెంగళూరు, కర్ణాటక 560066
Aster WHITEFIELD HOSPITAL